క్లుప్తంగా

పదో పట్టణ పోలీసు స్టేషన్‌కు బెస్ట్ లా అండ్ ఆర్డర్ అవార్డు

మర్రిపాలెం: నగరంలోని ఐదవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఉత్తమ లా అండ్ ఆర్డర్ అవార్డు లభించింది. ఈ మేరకు నగర పోలీస్‌కమిషనర్ డాక్టర్ ఏ.రవిశంకర్ మంగళవారం ప్రకటించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ ఎస్.సాయి నేతృత్వంలో శాంతిభద్రతల పరిరక్షణకు గానూ ఈ అవార్డు ప్రకటించారు. ఐదవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు అవార్డు రావడంపై పలువురు పోలీసులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సీతమ్మధార : విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 33 కేవీ డెయిరీ ఫారం ఫీడర్, 33 కేవీ నక్కవానిపాలెం ఫీడర్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ జోన్-1, ఈఈ బి.సింహచలం నాయుడు తెలిపారు. ఏఎస్ఆర్‌నగర్, క్షత్రియ కల్యాణ మండపం, అల్లూరి విగ్రహం, రాకెట్ పార్కు, హిల్ వ్యూపార్కు, అభయాంజనేయ స్వామి ఆలయం, బీజేపీ కార్యాలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్, సాయిబాబా ఆలయం, టీపీటీ కాలనీ, వుడా కాంప్లెక్స్, ఆర్అండ్ బీ క్వార్టర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

రేపు వైభవుడికి పంచామృతాభిషేకం

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్య పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి బండారు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా 6.30 గంటలకు శ్రీవారికి ఆర్జిత సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం స్వామికి పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు.

జాబ్ మేళా రేపు

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో గురువారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా సబ్ రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి నిట్టాల శ్యామ్ సుందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అపెక్స్, ఫ్యూచర్‌మెన్ పవర్ సెక్యూరిటీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో 100 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. నర్సింగ్ స్టాఫ్, హోమ్‌కేర్ టేకర్, ఆపరేటర్, ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, డిప్లమో, ఎంబీఏ, బీటెక్ ఉద్యోగాల బట్టీ ఉత్తీర్ణత సాధించి 18-30 ఏళ్ల వయసు కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఆయా ఉద్యోగం బట్టి జీతం నెలకు రూ.12,000-14,000వరకు ఉంటుందన్నారు.ఉద్యోగం విశాఖ కేంద్రంగా చేయాల్సి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు ncs.gov.in వెబ్‌సైట్‌లో తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో గురువారం ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు.

అప్పన్నకు విశేషంగా నిత్యకల్యాణం



జీలకర్రబెల్లం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్ఠింపజేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు అక్షింతలు, ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు.

పోరాట యోధుడు నేతాజీ



నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఇతర ప్రతినిధులు



నేతాజీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పిస్తున్న కె.కె.రాజు, కటుమూరి సతీష్

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం నేతాజీ వంతెన రహదారిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పాల్గొని చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెకె.రాజు, కటుమూరి సతీష్ మాట్లాడుతూ ఆజాద్ హిందుఫౌజ్ దళపతి మన నేతాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శశికళ, వార్డు అధ్యక్షుడు కాయిత పైడి రత్నాకర్, డి.శ్రీనివాసరావు, కర్రి రమారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆళ్ల గోపి, అప్పారావు, గంగా మహేష్, సిద్ధార్థ, సురేష్, శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

మురళీనగర్: బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసి నిరంతరం భారతదేశం విముక్తికి కృషి చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటయోధుడిగా గుర్తింపు పొందారని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి అన్నారు. మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ పార్కులో మంగళవారం సాయంత్రం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి బ్రిటిష్ పాలకులపై పోరాటం చేశారన్నారు. 'జై హింద్' నినాదం ఉన్నంత కాలం ఆయన భారతీయులు గుండెల్లో నిలిచిపోతారన్నారు. ముందుగా పూర్వాధ్యక్షుడు ఎస్.బుచ్చయ్య, ఆర్.సత్యనాథంతో కలిసి ఆయన సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్-101 ఎలెక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, పూర్వాధ్యక్షుడు ఎం.భాస్కరరావు, మహిళ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సత్తి లలితారెడ్డి, ఉపాధ్యక్షుడు ఏవీ సుబ్బారావు, కోశాధికారి జె.కూర్మారావు, జాలి వాకర్ ఎన్.ప్రకాశరావు, పూర్వాధ్యక్షుడు కేజీ కృష్ణారావు, సత్తి సునీల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సీహెచ్.ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు టీవీ రమణ, పి.శ్రీనివాసరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ధైర్యానికి మారు పేరు మన నేతాజీ

భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ధైర్యానికి, త్యాగానికి మారుపేరుగా నిలిచారని వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పాందూరి ప్రభావతి అన్నారు. మురళీనగర్ వైశాఖి భవన్‌లో వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి పొందేందుకు ఆయన సొంత సైన్యాన్ని సింగపూర్‌లో ఏర్పాటు చేసి భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతటి గొప్ప మహనీయుడు మన దేశంలో పుట్టడం అదృష్టమని చెప్పారు. ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్లబ్ కార్యదర్శి జయ, ఉపాధ్యక్షురాలు సుధిత, ప్రమీల రావు, భానుమతి, సురేంద్ర కౌర్, రత్న, శిరీష లత, లీలావతి, సుభద్ర, స్వాతి పాల్గొన్నారు.

ప్రతీ గడపలో సంక్షేమం



కరపత్రాన్ని అందిస్తున్న కేకే రాజు,బర్కత్ అలీ

వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు

మర్రిపాలెం: ప్రతి గడపకు సంక్షేమం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు. 53వ వార్డు 298 మర్రిపాలెం లక్ష్మీనగర్ సచివాలయం పరిధిలోని శ్రీనివాస స్ట్రీట్, మసీద్ స్ట్రీట్‌లో వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీతో కలిసి మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నడూ చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా సమస్యలు తెలుసుకుంటున్నారని, అంతేకాక తక్షణమే పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, డైరెక్టర్ బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, 53వ వార్డు నాయకులు షేక్ బాబ్జి, సదరం జ్ఞానేష్, బూస రామలక్ష్మి, హనుమంతు, జాన్సీ, భాను, జయలక్ష్మి, భార్గవ్, సుజాత, అన్సర్‌వలీ, బాబా, వెంకటరావు, చాందిని, పావని, సీనియర్ నాయకులు భోగవల్లి గోవింద్, ఎం.సునీల్, మల్లిక్, రాము, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

26న ఉచిత వైద్య శిబిరం

సీతమ్మధార : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీన సీతమ్మధార, గాంధీ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డా.ఎస్. రహమతుల్ల తెలిపారు. బీఎండీ పరీక్షతో పాటు పాటు బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని, పరిసర ప్రాంతాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా చిత్రలేఖనం పోటీలు



చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం శ్రీనివాసులు

తాటిచెట్లపాలెం: పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ఎదురుగా తాటిచెట్లపాలెంలోని వాల్తేర్ కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చా అంశంపై నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ వాల్తేర్ ప్రిన్సిపాల్ కమల్‌జిత్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఉపయోగపడే గొప్ప కార్యక్రమం పరీక్ష పే చర్చ అని, దీనిలో భాగంగా ఈ చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే గొప్ప కార్యక్రమం ఇదన్నారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా విద్యావేత్త విజయ, విశ్రాంత చిత్రకళ ఉపాధ్యాయుడు కే సుబ్బారావు, చిత్రకళ ఉపాధ్యాయులు విశ్వజిత్ వ్యవహరించారు.

ఆకట్టుకున్న పెయింటింగ్ పోటీలు

కంచరపాలెం: విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సాహించేందుకు నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతి పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ పేరుతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో చేపట్టిన 'పరీక్ష-పే-చర్చ' అనే అంశంపై డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీలు చేపట్టారు. 104 ఏరియా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కేంద్రీయ విద్యాలయం-2 పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధాన అధ్యాపకుడు సీహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. కేంద్రీయ, ప్రభుత్వ, జెడ్పీ, జీవీఎంసీ, ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పోటీల్లో తమ ప్రతిభ కనబర్చారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త కేవీ రమణమూర్తి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా ఏయూ ఫైన్ ఆర్ట్స్ అసిస్టెంటు ప్రొఫెసర్లు కేవీ రవి వ్యవహరించారు. కేవీ-2 ఆర్ట్ టీచర్ పి.వినోద్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. నేతాజీ వేషధారణలో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాలాజీ, రామచంద్రరావు సింహాద్రి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



నేతాజీ వేషధారణలో చిన్నారులు

సీఎం సభకు భారీగా తరలి రావాలి

మురళీనగర్: ప్రజా సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మండల 48, 49, 50 వార్డుల మండల కన్వీనర్ అల్లు శంకరరావు పిలుపునిచ్చారు. ఈనెల 27న భీమిలి నియోజకవర్గం సంగివలసలో నిర్వహించనున్న విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా కార్యకర్తలు, జగనన్న అభిమానులతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్ల వివరాలను తెలిపేందుకు 49 వార్డు కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు, నాయకులను ఆయన కోరారు. పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హాజరుకావాలన్నారు. వార్డులోని 281,282,284 సచివాలయాల అధ్యక్షులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, గృహ సారథులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భట్టరాజుల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.రవికుమార్, విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐ.రవికుమార్, మండల జేసీఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.చంద్రమౌళి, వార్డు యూత్ అధ్యక్షుడు ఎల్‌వీ.సుధాకర్, ఎ.శ్రీనివాస్, సచివాలయ అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్, కె.ఢిల్లీరావు, పి.నాగరాజు, పి.చైతన్య, జె.ప్రశాంత్, బి.సరస్వతి, మెర్సీ, బి.శంకర్, కె.దాసు, మున్నా, సీహెచ్.శ్రీను, ఎస్.శ్రీను, ఎస్.రమేష్, కె.అప్పారావు పాల్గొన్నారు



మాట్లాడుతున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు



మాట్లాడుతున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

సీఎం సభను విజయవంతం చేయండి

మర్రిపాలెం: ఈ నెల 27న భీమిలిలో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పిలుపునిచ్చారు. వార్డు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వార్డులోని గృహసారథులు, పార్టీనాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 51వ వార్డు పార్టీ నాయకులు, అభిమానులు తరలివచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని కోరారు.

సుందరకాండ పారాయణం



సుందరకాండ పారాయణం పఠిస్తున్న భక్తులు

సీతమ్మధార: జీవీఎంసీ 14 వార్డులో నార్త్‌ఎక్స్‌టెన్షన్‌లోని ఓ అపార్టుమెంట్‌లో మహిళలు భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణ పఠించారు. శ్రీరాముడు, సీత,లక్ష్మణుడు,ఆంజనేయుడు విగ్రహాలు ఏర్పాటు చేసి పారాయణంతో పాటు హనూమాన్ చాలీసాతో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణగావించారు.

26న రాచపోలమాంబ పరస



అల్లిపురం : జీవీఎంసీ 32వ వార్డులో వెలసిన శ్రీ రాచపోలమాంబ అమ్మవారి 20వ పరస మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి తిరువీధి నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో పాల్గొన్నారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీకి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు నగర ప్రజలు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ కామేశ్వరి, మహిళలు

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు కంచరపాలెం రాంజీ ఎస్టేట్‌లో మంగళవారం ఆసరా పొదుపు సంఘాల మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి హాజరయ్యారు. వైఎస్సార్ ఆసరా పొదుపు సంఘాల గ్రూపులకు నేరుగా వారి అకౌంట్లో నగదు జమకావడంతో పండగ వాతావరణం నెలకొందన్నారు. సీఎం జగనన్న ఇచ్చిన మాట ప్రకారం నాల్గో విడత నగదు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోన్-5 ఏపీడీ పద్మావతి, సీవో సూర్యనారాయణ, వార్డు ఇన్‌చార్జి కె.గురువోజీ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన అంగన్వాడీలు



సీడీపీఓ రమణకుమారికి జాయినింగ్ లెటర్లు అందజేస్తున్న అంగన్వాడీ మహిళలు

మర్రిపాలెం: 42 రోజుల పాటు నిర్విరామంగా సాగిన అంగన్వాడీల సమ్మెకు తెరపడింది. సుదీర్ఘకాలంగా సమ్మె చేసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మంగళవారం విధుల్లోకి చేరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కార దిశగా హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు తులసి తెలిపారు. ఈ మేరకు ఆర్అండ్‌బీ జంక్షన్ దరి ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం సీడీపీఓ రమణకుమారిని కలిసి జాయినింగ్ లెటర్లు అందజేశారు. తక్షణమే విధుల్లో చేరాలని సీడీపీఓ సూచించారు.

నైతిక విలువలు బోధించే నాయకత్వం అవసరం



గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న అతిథులు

ఏయూ క్యాంపస్: నైతిక విలువలు బోధించే నాయకత్వం కోసం యువత ఎదురుచూస్తోందని ఏయూ న్యాయ కళాశాల పూర్వ ఆచార్యుడు, డీఎస్ఎన్ఎల్‌యూ పూర్వ వీసీ ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. ఏయూ గాంధీ అధ్యయన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గాంధీజీ-జాతీయ సమైక్యత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో ప్రతీ పౌరుడు బాధ్యతలు కలిగి ఉండాలన్నారు. ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్యేక అతిథి విజయ విహారం రమణమూర్తి మాట్లాడుతూ సంఘర్షణలు పరిష్కరించడానికి గాంధీజీ ఆలోచనలు ఉపకరించే విధానాలు వివరించారు. ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎం.శ్యామ్ ప్రసాద్, విశాఖ స్టీల్ ప్లాంట్ ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఎస్.హరనాథ్, డాక్టర్ పి.కిషోర్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజన్న ఆటోనగర్ శంకుస్థాపనకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఖాజావలీ

దాబాగార్డెన్స్ : వేలాది మంది కార్మికులు జీవనం సాగిస్తున్న రాజన్న ఆటోనగర్ శంకుస్థాపనకు ఎమ్మెల్యేలందరూ సహకరించాలని ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు ఖాజావలీ విజ్ఞప్తి చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజన్న ఆటోనగర్ ఆటోమొబైల్ సభ్యులు ఆనందపురం, తగరపువలస నుంచి టౌన్‌కొత్తరోడ్డు, పెందుర్తి నుంచి ఎంవీపీ కాలనీ వరకు విస్తరించి ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి కలెక్టర్‌తో చర్చించి రాజన్న ఆటోనగర్ శంకుస్థాపన దిశగా తీసుకెళ్తారని ఆశిస్తున్నామన్నారు.

యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐ. విజయకుమార్ మాట్లాడుతూ శంకుస్థాపన త్వరితగతిన చేయిస్తారని ఆటోమొబైల్ యజమాను లు, వర్కర్లు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

ఫోర్తుటౌన్ క్రైం ఎస్ఐగా భాస్కరరావు

సీతమ్మధార : ఫోర్తుటౌన్ క్రైం ఎస్ఐగా భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన భాస్కరరావు గాజువాక, ఎంవీపీ, గాజువాక క్రైంతో పాటు స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేశారు. ప్రస్తుతం ఫోర్తుటౌన్ క్రైం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

ఐజీబీసీ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) స్టూడెంట్ చాప్టర్‌ని మంగళవారం ప్రారంభించారు. ఆరో హరిత్ ప్రేమ్ భారత్ మహోత్సవ్ 2024లో భాగంగా 369వ విద్యార్థి శాఖను ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏర్పాటు చేశారు. గ్రీన్ బిల్డింగ్‌లపై యువతకు అవగాహన కల్పిస్తూ, వీటికి సంబంధించిన సమాచారాన్ని ఈ శాఖ అందిస్తుంది. ఐజీబీసీ విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం చైర్మన్ లీలా ప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్‌రాజ.. స్టూడెంట్ చాప్టర్ ప్రారంభోత్సవానికి సంబంధించిన ధ్రువ పత్రాలను ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సి.ఎస్.ఇ.సత్యనారాయణరెడ్డి, ఐజీబీసీ సీనియర్ కౌన్సెలర్ శ్రీరేఖ, తదితరులు పాల్గొన్నారు.